సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

శుక్రవారం । 5 । జూలై । 2024



ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలం

సాంకేతిక విద్య అందించాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో గురువారం గంజాయి కలకలం రేపింది. -8లో



క్షుద్రపూజల కలకలం

గుర్రంకొండ పట్టణంలో క్షుద్ర పూజలు చేస్తున్నారని కలకలం రేగింది. అనుమానితులను పట్టుకున్న గ్రామస్తులు పోలీసులకు అప్పగించారు. -8లో

గరిష్టం/కనిష్టం
36.6/26.4

వాతావరణం

జిల్లాలో గురువారం 26.4 - 36.6 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.1 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

-కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

జిల్లాలో పలు మండలాల్లో వర్షం



కడప అగ్రికల్చర్: నైరుతి రుతుపవనాల ఆగమనంతో జిల్లాలోని కడప, బద్వేల్ డివిజన్లలోని పలు మండలాల్లో వర్షం కురిసింది. కాశినాయన మండలంలో 12.4 మి.మీ అత్యధిక వర్షం కురిసింది. అలాగే జమ్మలమడుగులో 8, అట్లూరు, పోరుమామిళ్లలో 7.2, బద్వేల్లో 5.2, బి.మఠంలో5, గోపవరంలో 4.2, ఖాజీపేటలో 3.2, బి.కోడూరులో 1.2 మి.మీ వర్షం కురిసింది. ఈ వర్షంతో జిల్లాలో సాగుచేసిన పలు ఆరుతడి పంటలకు మేలు జరగనుంది.

11 లోపు రుసుం చెల్లించండి

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ నివేదికను సమర్పించి వైవా-వోస్‌కు హాజరుకాని వారి కోసం వైవీయూ అవకాశం కల్పిస్తోందని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి తెలిపారు. రుసుం ఆన్‌లైన్ ద్వారా ఈనెల 11తేదీ లోపు చెల్లిస్తే జిల్లా కేంద్రంలోని ఒక సెంటర్లో వైవా-వోస్ నిర్వహిస్తామన్నారు. తేదీ ఎప్పుడన్నది తర్వాత తెలియజేస్తామన్నారు. అలాగే వైవా-వోస్ జరిగే సమయంలో లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ రికార్డ్ హార్డ్ కాపీని విద్యార్థులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ పూర్తి చేసి, ఆరో సెమిస్టర్ ఫీజు ఇదివరకు చెల్లించని విద్యార్థులు వెంటనే రుసుము చెల్లించి సర్టిఫికెట్లను అందజేయాలని సూచించారు.

బీఎఫ్ఏ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయం, లలితకళా విభాగంలో నాలుగు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ కోర్సు ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్‌లో ఏ గ్రూప్‌లో ఉత్తీర్ణులయినవారైనా అర్హులని తెలిపారు. బీఎఫ్ఏతో ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉన్నత అవకాశాలు ఉంటాయన్నారు. ఈ నెల 10వతేదీ లోపు వెబ్‌సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు, సందేహాలకు డాక్టర్ కె. మృత్యుంజయరావు ఫోన్ నెంబర్ 9010014304 లో సంప్రదించాలని కోరారు.

దరఖాస్తులకు 31వరకు గడువు

కడప ఎడ్యుకేషన్: జిల్లావ్యాప్తంగా 2023 డిసెంబర్‌లో జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలో ఎంపికయిన విద్యార్థులు ఆగస్ట్ 31వ తేదీలోపు నేషనల్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సమర్పించాలని డీఈఓ మర్రెడ్డి అనురాధ తెలిపారు. 2020, 2021, 2022 సంవత్సరాలలో ఎంపికయిన విద్యార్థులు తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని న్యూఢిల్లీ మానవ వనరుల శాఖ వారు తెలిపారని పేర్కొన్నారు. మార్పులు చేయబడిన హోమ్ పేజీ, కొత్త మొబైల్ యాప్ , అప్‌డేట్ చేయబడిన వెబ్ వెర్షన్‌తో కూడిన వన్-టైమ్ రిజిస్ట్రేషన్ అప్లికేషన్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉందని సూచించారు. అలాగే 2024-25 కోసం విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ఎస్ కోసం తాజా పునరుద్ధరణ దరఖాస్తులను సమర్పించడానికి ఆగస్టు 30వ తేదీ అని డీఈఓ మర్రెడ్డి అనురాధ తెలిపారు.

సహకార దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



పోస్టర్స్‌ను ఆవిష్కరిస్తున్న జేసీ గణేష్‌కుమార్, డీఈఓ సుభాషిణి, సీఈఓ రాజామణి


కడప అగ్రికల్చర్: ఈ నెల 6వ తేదీన నిర్వహించనున్న 102వ అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా సహకార అధికారి(డీసీఓ) సుభాషిణి కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ తమ చాంబర్‌లో డీసీఓ సుభాషిణి, డీసీసీ బ్యాంకు సీఈఓ రాజామణి, ప్రొద్దుటూరు సీటీసీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీసీఓ సుభాషిణి మాట్లాడుతూ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని 6వ తేదీన కడప డీసీసీ బ్యాంకులో సహకార జెండాను ఆవిష్కరిస్తామన్నారు. అందరు హాజరై విజయవంతం చేయాలని డీఈఓ కోరారు.

గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు పుట్టా రెడ్ సిగ్నల్

రాష్ట్రంలో అధికారం చేపట్టీ చేపట్టగానే తెలుగుదేశం పార్టీ నాయకుల ఆగడాలు పెచ్చుమీరి పోతున్నాయి. వైఎస్సార్ జిల్లా మైదుకూరు పరిధిలో జరుగుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బ్రేకులేశారు. తనకు కప్పం చెల్లించిన తర్వాతే పనులు మొదలు పెట్టాలని హుకుం జారీ చేయడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. అభివృద్ధికి అవరోధంగా నిలిచిన అధికార పార్టీ ఎమ్మెల్యే తీరు సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది.

- రూ.15కోట్లు ముట్టజెపితేనే పనులు చేయాల్సిందిగా హుకుం
- అప్పటి వరకూ రహదారి నిర్మాణ పనులు చేయరాదని అడ్డగింత
- మూడు వారాలుగా మైదుకూరు పరిధిలో నిలిచిపోయిన పనులు
- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ రంగప్రవేశంతోనే ఈ పరిస్థితి





సాక్షి ప్రతినిధి, కడప: వ్యాపారులు, ట్రాన్స్‌పోర్టర్లు, కాంట్రాక్టర్లు, రియల్టర్లు... రంగమేదైనా సరే జిల్లాలో అలాంటి వారికి పెద్ద కష్టమే వచ్చి పడింది. అధికారమే పెట్టుబడిగా తెలుగు తమ్ముళ్లు దాదాగిరితో సొంతం చేసుకుంటున్నారు. అభివృద్ధి పనులైనా, వ్యక్తిగత వ్యాపారాలు, ఉపాధి మార్గాలు ఏవైనా సరే వారి కన్ను పడిందంటే మాడిపోతున్నాయి. ఇన్నేళ్ల చరిత్రలో ఎన్నడూ లేని సంస్కృతి నెల రోజులుగా జిల్లాలో తిష్టవేసింది. తలమానికంగా నిలవాల్సిన అభివృద్ధి పనులకు సైతం ఆటంకాలు సృష్టిస్తున్నారు. జాతీయ స్థాయిలో పనిచేసే కాంట్రాక్టు సంస్థలకు సైతం చుక్కలు చూపిస్తున్నారు. వెరసి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు మైదుకూరు నియోజకవర్గంలో పుట్టా బ్రేకులు పడ్డాయి.

కోడికొండ చెక్‌పోస్టు నుంచి విజయవాడకు గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డు మంజూరైంది. ప్రతిష్టాత్మకమైన ఈ రహదారి నిర్మాణాన్ని యావత్తు రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. అందులో మూడు ప్యాకేజీ పనులు దిలీప్ దిల్కాన్ సంస్థకు దక్కాయి. మరో 3 ప్యాకేజీలు మెఘా కంపెనీకి లభించాయి. ఇంతవరకు జిల్లాలో ఆ పనులు శరవేగంగా కొనసాగించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చీ రాగానే రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న దౌర్జన్యకర పరిస్థితులు కాంట్రాక్టు సంస్థలకు కూడా తాకాయి. దిలీప్ దిల్కాన్ సంస్థకు పులివెందుల నియోజకవర్గంలో టీడీపీ నేతల సెగ తగిలింది. అలాంటి పరిస్థితి తాజాగా మైదుకూరు నియోజకవర్గంలో కూడా ఉత్పన్నమైంది.

హైవే పనుల అడ్డగింత

మైదుకూరు నియోజకవర్గంలో అల్లాడుపల్లె సమీపం నుంచి వనిపెంట వరకూ 19.4 కిలోమీటర్లు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు కొనసాగనున్నాయి. ఈ పనులను మెఘా ఇంజినీరింగ్ సంస్థ చేపట్టింది. శరవేగంగా కొనసాగుతున్న ఆ పనులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బ్రేకులేశారు. ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్నాం. మా ప్రాంతంలో పనులు చేస్తున్నారు. మాకు పర్సెంటేజీ ఇవ్వాలంటూ నేరుగా డిమాండ్ చేసినట్లు సమాచారం. పైగా రూ.15 కోట్లు ఇవ్వాలంటూ కమీషన్ రేటు కూడా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అప్పటి వరకూ పనులు చేపట్టరాదని హుకుం జారీ చేసి నట్లు సమాచారం. అంత పెద్ద స్థాయిలో కప్పం కట్టేందుకు కాంట్రాక్టు సంస్థ ముందుకు రాకపోవడంతో మూడు వారాలుగా మైదుకూరు పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు నిలిచిపోయాయి. మెఘా కాంట్రాక్టు సంస్థ చేపట్టిన ఆ పనులు నిలిచిపోయిన మాట వాస్తవమేనని పేరు వెల్లడించేందుకు ఇష్టపడని నేషనల్ హైవే అథారిటీ అధికారి ఒకరు వివరించారు.

అక్రమార్జనపై ప్రత్యేక దృష్టి

తెలుగుదేశం సర్కార్ వచ్చినప్పటి నుంచి తెలుగు తమ్ముళ్లు అక్రమార్జనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జాతీయ స్థాయి కాంట్రాక్టు సంస్థలనే జిల్లాలో ముప్పుతిప్పలు పెడుతున్నారు. వ్యక్తిగత వ్యాపారాలను సైతం స్వాధీనం చేసుకుంటున్నారు. జిల్లా కేంద్రం కడపలో ఓ వ్యాపారికి చెందిన రెండు బార్ అండ్ రెస్టారెంట్లు తెలుగు తమ్ముళ్లు స్వాధీనం చేసుకోవడమే ఇందుకు నిదర్శనం. పులివెందుల, కడప, జమ్మలమడుగులో ఇదే సంస్కృతి తెరపైకి వచ్చింది. దాల్మియా సిమెంట్ పరిశ్రమలో లారెన్స్ ట్రాన్సుపోర్ట్ కంపెనీ కప్పం కట్టలేదని బుధవారం 18 లారీలను ధ్వంసం చేశారు. ఐసీఎల్, జువారీ నుంచి మామూళ్లు ముట్టలేదని ఆర్టీపీపీ నుంచి సరఫరా చేసే ఫ్లైయాష్‌ను రెండు రోజుల పాటు పోట్లదుర్తి బ్రదర్స్ నిలిపేయించారు. రేయింబవళ్లు యథేచ్ఛగా ఇసుక దోపిడీ చేస్తున్నారు. పాపాఘ్ని, పెన్నా నదుల్లో తెలుగు తమ్ముళ్లు పొక్లెయిన్లు పెట్టి పోటాపోటీగా టిప్పర్లతో ఇసుక తరలిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక దోపిడీ చేస్తున్నా అధికార యంత్రాంగం ప్రేక్షక పాత్రకు పరిమితమైంది. పైగా తెలుగు తమ్ముళ్లు రోజువారి మామూళ్ల ఒప్పందంలో మునిగిపోతున్నారు. ఆయా వ్యక్తులకు చెందిన ప్రైవేటు స్థలాలు సైతం కబ్జా చేస్తున్నారు. కోర్టులో ఉన్న వ్యవహారాల్లో కూడా తలదూర్చి సొంతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. మునుపెన్నడూ ఇలాంటి అధ్వాన పరిస్థితులు జిల్లాలో చూసిన చరిత్ర లేదని పలువురు వాపోతుండడం గమనార్హం.

యువతకు 'అల్లూరి' ఆదర్శం

- జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్‌గౌడ్



మాట్లాడుతున్న డీఆర్వో గంగాధర్‌గౌడ్

కడప సెవెన్‌రోడ్స్: స్వాతంత్య్ర సమరయోధులు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఈ తరం యువతకు ఆదర్శనీయమని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ స్పందన హాలులో స్టెప్, పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలకు గంగాధర్‌గౌడ్‌తోపాటు స్టెప్ సీఈవో సాయిగ్రేస్, డీటీసీ మీరా ప్రసాద్, డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్, జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖాధికారి మల్లికార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ నేటి సమాజానికి అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు ఆదర్శనీయమన్నారు. ఏటా జులై 4వ తేదీని అల్లూరి సీతారామరాజు జయంతిగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిండం అభినందనీయం అన్నారు. అంతకుముందు సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి పాల్గొన్నారు.

'అల్లూరి' కి నివాళి

కడప అర్బన్: జిల్లా పోలీసు కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత దేశ స్వాతంత్య్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందనీ, పరిమితి వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడనీ జిల్లా ఎస్పీ కొనియాడారు.



అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

అభివృద్ధికి కలిసి పనిచేద్దాం

- కేఎంసీ సర్వసభ్య సమావేశంలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ప్రతిపాదన
- సానుకూలంగా స్పందించిన కడప, కమలాపురం ఎమ్మెల్యేలు
- మాస్టర్ ప్లాన్ అభ్యంతరాలపై ప్రత్యేక సమావేశం
- ఏడీపీ సర్వేను ఆపాలని తీర్మానం



నగరపాలక సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు


కడప కార్పొరేషన్: కడప నగరాభివృద్ధికి పార్టీలకతీతంగా కలిసి పనిచేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ప్రతిపాదించారు. ఇందుకు కడప, కమలాపురం ఎమ్మెల్యేలు రెడ్డెప్పగారి మాధవి, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి సానుకూలంగా స్పందించారు. గురువారం స్థానిక కడప నగరపాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలిసారి ఎమ్మెల్యేల హోదాలో సమావేశానికి విచ్చేసిన ఆర్.మాధవి, కృష్ణ చైతన్యరెడ్డిలకు కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. పేరు పేరునా పరిచయం చేసుకున్నారు. తొలుత ఏటీఆర్‌పై, ఆ తర్వాత ఎజెండాపై చర్చించారు. 47వ డివిజన్ కార్పొరేటర్ పాకా సురేష్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 1వ తేది ప్రభుత్వం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కార్పొరేటర్లకు భాగస్వామ్యం కల్పించకపోవడం దారుణమని, సమాచారం ఇస్తే ఆసక్తి ఉన్నవారు పాల్గొంటారని తెలిపారు.

- తన డివిజన్‌లో పనిచేస్తున్న కార్మికులను తనకు తెలియకుండా బదిలీ చేశారని, దీంతో సంఖ్య తక్కువై పారిశుధ్యం అధ్వానంగా మారిందని 40వ డివిజన్ కార్పొరేటర్ బాలస్వామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేయగా.. కొత్తవారిని కేటాయిస్తామని కమిషనర్ ప్రవీణ్‌చంద్ హామీ ఇచ్చారు.
- మున్సిపల్ స్కూళ్లలో తీసుకుంటున్న విద్యా వలంటీర్లను సెలెక్షన్ కమిటీ ద్వారా భర్తీ చేయాలని 38వ డివిజన్ కార్పొరేటర్ మగ్బూల్ బాషా కోరారు.
- నకాష్ శ్మశాన వాటికలో తవ్వితే మోకాలిలోతు నీరు వస్తున్నాయని, డైవర్షన్ కాలువ టెండర్ పూర్తయ్యిందని, లైట్లు వేయాలని కార్పొరేటర్లు అరీఫుల్లా బాషా, షంషీర్ కోరారు.
- కట్టకింద హరిజనవాడలోని శ్మశాన వాటికలో నడుంలోతు నీళ్లు ఉన్నాయని, మృతదేహాలను ఎక్కడ పూడ్చుకోవాలని కార్పొరేటర్ కె. బాబు ప్రశ్నించారు. మట్టితోలుతామని కమిషనర్ హామీ ఇచ్చారు.
- 15వ ఆర్థిక సంఘం, అమృత్, స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎన్ని నిధులు వచ్చాయి, ఎన్ని నిధులు ఖర్చు చేశారు, ఎన్నింటికి బిల్లులు చేశారనే దానిపై కమిటీ వేసి విచారణ చేయాలని పాకా సురేష్ కోరారు. కార్పొరేషన్ సాధారణ నిధులను ఇతర శాఖలకు కేటాయించి ఉంటే రీయంబర్స్ చేసుకోవాలని సూచించారు.
- కార్పొరేటర్ మల్లికార్జున మాట్లాడుతూ ముత్రాసుపల్లెలో వరదనీటి కాలువ అసంపూర్తిగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానం లేనివారు పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. సభ్యులు కె. బాబు మాట్లాడుతూ ప్రకాష్ నగర్, హౌసింగ్‌బోర్డు కాలనీల్లో నీరు నిలవకుండా వరదనీటి కాలువలు ముందు నిర్మించాలని కోరారు.
- రోడ్డు విస్తరణ సమయంలో ఇళ్లు కోల్పోయేవారికి సెట్ బ్యాక్స్ లేకుండా నిర్మించుకోవచ్చని చెప్పారని, విస్తరణ చేశాక ప్లాన్ లేదని నోటీసులు ఇవ్వడం సరికాదని కార్పొరేటర్ షఫీ, అరీఫుల్లా బాషా అన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకోవాలని వారు సూచించారు. అరవిందనగర్, ఓం శాంతినగర్‌లలో ఆర్అండ్‌బీ వారు కట్టిన కాలువకు, అంతర్గత కాలువలకు లెవెల్స్ సరిపోక నీరు కాలనీల్లోనే నిలబడి పోతున్నాయని కార్పొరేటర్ రామలక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. మాస్టర్ ప్లాన్‌పై ప్రత్యేక సమావేశం నిర్వహించి మార్పులు చేయాలని, ప్రభుత్వం నిర్ణయం తీసుకునే వరకూ ఏడీపీ సర్వేను నిలుపుదల చేయాలని కార్పొరేటర్లు మల్లికార్జున, మగ్బూల్‌బాషా కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్లు ఎం. సుబ్బారెడ్డి, అజ్మతుల్లా, చంద్రహాసరెడ్డి, బండి జయమ్మ, కో ఆప్షన్ సభ్యులు పత్తిరాజేశ్వరి, బండి మరియలు, హరూన్‌బాబు, జహీర్, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సభకు హాజరైన కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు

కలిసిమెలిసి పనిచేయాలి : ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి



కడప నగర అభివృద్ధికి కలిసిమెలసి పనిచేద్దామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకొని అభివృద్ధిని ముందుకు తీసుకుపోతామన్నారు.

ప్రజల ఆలోచనలు, ఆశలకు అనుగుణంగా పనిచేస్తా: ఎమ్మెల్యే ఆర్. మాధవి



కడప ప్రజల ఆలోచనలు, ఆశలకు అనుగుణంగా పనిచేస్తానని కడప ఎమ్మెల్యే మాధవి అన్నారు. కడప శాసనసభకు తొలిసారి మహిళకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, తనకు విజయాన్నందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. దండు, వైఎస్సార్ కాలనీల్లో శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని కోరారు. నకాష్‌లో శ్మశాన వాటికను అభివృద్ధి చేయాలన్నారు. తన చిన్నప్పటి నుంచి అప్సర సర్కిల్ అలాగే ఉందని, ఎక్కడా లేనంత ట్రాఫిక్ అక్కడే ఉందన్నారు. దాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు. సభలో చర్చించకుండా మేయర్‌తో ర్యాటిఫికేషన్ తీసుకోవడం మంచి సాంప్రదాయం కాదన్నారు.

కడప అభివృద్ధికి అదనపు తోడ్పాటు : కమలాపురం ఎమ్మెల్యే చైతన్యరెడ్డి



కడప నగరపాలక సంస్థ అభివృద్ధికి అదనపు తోడ్పాటును అందిస్తానని కమలాపురం శాసనసభ్యులు పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి తెలిపారు. కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం జరిగి ఉంటే విచారణ చేయిస్తామని, తప్పులు జరిగితే కార్పొరేటర్లు ప్రశ్నించవచ్చన్నారు. ఇందిరానగర్‌లోని పేదలకు, ప్రైవేటు లే అవుట్లలో అన్ని రకాల ఫీజులు వేయించుకొని కొళాయి కనెక్షన్లు ఇవ్వకపోవడం సరికాదన్నారు.

మాధవి తీరు.. సభ్యుల బేజారు!

- తొలి సమావేశంలోనే ఎమ్మెల్యే అహంకార ధోరణి
- సొంత పార్టీ కార్పొరేటర్‌పైనే నోరు పారేసుకున్న వైనం..
- మాధవిరెడ్డి ఏకపక్ష వైఖరిపై సభ్యుల్లో చర్చ

సాక్షి ప్రతినిధి, కడప: కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి అహంకార ధోరణి ప్రదర్శించారు. ఎక్స్ అఫీషియో సభ్యురాలి హోదాలో తొలిసారి పాల్గొన్న సమావేశంలో సొంత పార్టీ కార్పొరేటర్‌పైనే నోరు పారేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. గురువారం కడప సర్వసభ్య సమావేశం జరిగింది. కలిసికట్టుగా పని చేసి కడప నగరాభివృద్ధికి సహకరించాలనే ఉద్దేశంతో కార్పొరేటర్లందరూ కడప, కమలాపురం ఎమ్మెల్యేలు మాధవి రెడ్డి, పుత్తా చైతన్యరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సుహృద్భావ వాతావరణంలో సభ నడవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేలు ఎక్స్ అఫీషియో మెంబర్లయినా సభ్యులంతా గౌరవంగా పరిచయం చేసుకున్నారు. ఇలా మంచి వాతావరణంలో కొనసాగిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులంతా ప్రభుత్వంలో భాగస్వాములే అన్న సూక్ష్మాన్ని అధికార పార్టీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి గ్రహించకపోవడం విచారకరం.

అధికారపక్ష ఎమ్మెల్యే, కార్పొరేటర్ మధ్య వాగ్వాదం

అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, ఆ పార్టీకి చెందిన ఏకైక కార్పొరేటర్ ఉమాదేవి మధ్య సమావేశంలో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈనెల 1వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు పెంపుదల చేసిన రూ.7 వేల పింఛన్‌ను ఎంతో సంతోషంగా తన డివిజన్ ప్రజలకు పంచాలని అనుకున్నానని, అయితే పంచేటప్పుడు తనకు మాటమాత్రమైనా చెప్పలేదని కార్పొరేటర్ ఉమాదేవి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. గతంలో పల్స్ పోలియో కార్యక్రమం కూడా స్థానిక ప్రజాప్రతినిధులతోనే నిర్వహించేవారని గుర్తు చేశారు. వాసు అన్నకు ఫోన్ చేస్తే రవిరెడ్డి అని ఒక నెంబరు ఇచ్చారని, తన డివిజన్‌లో జోక్యం చేసుకునేందుకు ఆయన ఎవరని? పార్టీ కోసం కష్టపడి డివిజన్‌లో గెలిచానని చెప్పారు. దీనిపై ఎమ్మెల్యే మాధవి జోక్యం చేసుకుంటూ 'ఆలంఖాన్ పల్లె నీ పేరు మీద ఏమైనా రాయించుకున్నావా?' అని ఘాటుగా ప్రశ్నించడం గమనార్హం. కడపలో ఉన్న 50 డివిజన్ల కార్పొరేటర్లలో మీరు ఒకరు మాత్రమేనని, పైనుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం ఎమ్మెల్యేగా తాను పింఛన్లు పంపిణీ చేశానన్నారు. పార్టీకి సహకరించిన వారి పేరును అధిష్టానానికి తెలిపామన్నారు. అందరినీ పిలువడానికి నీ ఇంట్లో పెళ్లి కాదు...నా ఇంట్లో పెళ్లి కాదని, కిరీటం పెట్టి, డప్పులు కొట్టి ఎవరూ పిలువరన్నారు. ఎమ్మెల్యే వస్తున్నారని సమాచారం తెలిసింది కదా వచ్చి ఉండాల్సిందని ఉచిత సలహా ఇచ్చారు. స్వచ్ఛందంగా వచ్చి పాల్గొనాలనుకుంటే పాల్గొనవచ్చని ఆమెను కించపరిచేలా మాట్లాడారు. సొంత పార్టీ కార్పొరేటర్‌నే 'లిజన్' అంటూ గద్దిస్తూ ఘాటుగా మాట్లాడటంపై అటు పార్టీ నాయకుల్లో, ఇటు కార్పొరేటర్లలో విమర్శలు వ్యక్తమయ్యాయి.

కార్పొరేటర్ భర్తలకు నో ఎంట్రీ.. టీడీపీ నాయకులకు రెడ్ కార్పెట్...



పచ్చ చొక్కాలతో సభలో కూర్చున్న టీడీపీ నాయకులు

నగర పాలక సర్వసభ్య సమావేశానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్పొరేటర్లు మినహా మరెవ్వరూ కార్యాలయంలోకి ప్రవేశించరాదని పోలీసు యంత్రాంగం అడ్డుకున్నా తెలుగు తమ్ముళ్లు ఇవేవీ పరిగణనలోకి తీసుకోలేదు. చాలామంది కార్పొరేషన్ కార్యాలయంలోని విభాగాలు, సమావేశ మందిరాల్లోకి చొచ్చుకుపోయారు. పనిలో పనిగా సర్వసభ్య సమావేశం హాలులో పదుల సంఖ్యలో టీడీపీ నాయకులు దర్జాగా ఆసీనులయ్యారు. ఈ క్రమంలో కార్పొరేటర్ల భర్తలను సభలోకి కాకపోయినా కార్యాలయం లోపలికి అనుమతించాలని 10వ డివిజన్ కార్పొరేటర్ మల్లికార్జున కోరగా, ఎమ్మెల్యే మాధవి జోక్యం చేసుకుంటూ కార్పొరేటర్ భర్తలకు ప్రత్యేక ప్రొటోకాల్ లేదని, వారు సాధారణ పౌరులతో సమానమని, ఇలా అందరికీ అనుమతిస్తే సమావేశ మందిరం సరిపోదని మాట్లాడారు. కాగా కౌన్సిల్ హాలు ఎదురుగా నిండిపోయిన టీడీపీ నాయకుల గురించి మాత్రం అటు కార్పొరేటర్లుగానీ, ఇటు ఎమ్మెల్యేగానీ, కమిషనర్ గానీ పట్టించుకోకపోవడం పలువురిని విస్మయానికి గురిచేసింది.



జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక



జిల్లా స్థాయికి ఎంపికైన బాలికల జట్టు

మదనపల్లె సిటీ : స్థానిక శ్రీవేద పాఠశాలలో గురువారం జిల్లా జూనియర్, సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ జట్టును ఎంపిక చేసినట్లు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు మురళీధర్ తెలిపారు. జిల్లా నలమూలల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. జూనియర్ బాలికల జట్టు శనివారం నుంచి అనంతపురం ఆర్‌డీటీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ, సబ్ జూనియర్ జట్టు ఆగస్టులో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల ప్రిన్సిపల్ ఉపేంద్రరెడ్డి, కమలేష్, మహేంద్రనాయక్, నరేష్, మహేంద్ర, అంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ బాలికల జట్టు : మహాలక్ష్మి, షబానా, వైష్ణవి, ఇషిత, తన్మయ, స్ఫూర్తి, విజయలక్ష్మి, పల్లవి, భార్గవి, అర్పిత, మహేశ్వరి, మోక్షిత, కీర్తి, హర్షవర్ధిని,విజయేశ్వరి, మోనిక, ఎం.పల్లవి

టీ-20 జిల్లా క్రికెట్ జట్టు..



జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

కేవీపల్లె : జిల్లా అండర్-16, అండర్-19 టీ-20 క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు గ్యారంపల్లె ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మాజీ తెలిపారు. అండర్ 16కు శ్రీనాథ్‌రెడ్డి, వెంకటరమణ, మోహిత్, విజయకృష్ణ, సంతోష్, లోకేష్, నిహష్, శివప్రసాద్, వేదంత్, నంద కిషోర్, గణేష్, ప్రవీణ్, లక్ష్మీపతి, రెడ్డిప్రకాష్, చంద్రపతి, శరత్‌కుమార్ ఎంపియ్యారని తెలిపారు. అండర్ 19కు గిరివర్ధన్, రేవంత్, యోగానంద్, ఓంప్రకాష్, జ్యోతి ప్రకాష్, పవన్‌కుమార్, సుజిత్‌కుమార్, శామ్యూల్, మహిమ రాజ్, శ్రీను, హనుమంత్, దేవేంద్ర, సింహాద్రి, జశ్వంత్‌నాయక్, మునెయ్య ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ పురుషోత్తం, అద్వైత్ పాల్గొన్నారు.

WANTED TEACHERS
For a reputed
Kerala Management school to teach
1) Maths (Salary 25,000)
2) Physics and Chemistry (Salary 25,000)
3) Hindi (15,000)
4) English Teacher (20,000)
Lower Class Teacher's 1 to 5th Class (10,000)
With food and Accommodation.
Those who are interested can apply Address
Little Flower's English Medium High School
Poleramma Street, Gurramkonda, Annamayya Dist
Andhra Pradesh-517297
9666933101, 9441116657

ఇసుక రవాణాకు అడ్డుకట్ట

పెద్దతిప్పసముద్రం : మండలంలోని మడుమూరు సమీపంలో జేసీబీలతో ఇసుక తోడి ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్నారు. పోలీసులకు గ్రామస్తులు సమాచారం అందించడంతో ఎస్‌ఐ రవీంద్రబాబు దాడులు నిర్వహించి ఇసుక రవాణాను అడ్డుకున్నారు. అనధికారికంగా తరలిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించారు.

ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను
10th Pass అయ్యి ఉండి, ఫీల్డ్ వర్క్ - Automobiles / FMCG మరియు ఇతర రంగాలలో సేల్స్/మార్కెటింగ్ / కలెక్షన్స్‌లలో కనీసం 3 సం॥ల అనుభవం కలిగి ఉండవలెను. Salary: Rs.30,000/- ల నుండి.
ప్రాంతాలు: కడప, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలు
ఇంటర్వ్యూ తేదీ: 10-07-2024 మ॥ 2 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు
మేరు ఆటోమొబైల్స్ ప్రై.లిమిటెడ్
NH-18, కడప, ఫోన్: 9849791770

WE ARE HIRING
TAKE THE NEXT STEP IN YOUR CAREER WITH KESHVIN GROUP! APPLY TODAY!
KESHVIN AUTOMOTORS
SALES
Sales Head
HR/ Admin Manager
Sales Manager
MIS
DMS
Team Leaders
Finance Executives
Evaluator
Sales Executives
PDI
Telecallers Sales (Female)
Showroom Hostess (Female)
SERVICE
*Service manager
*Service Advisor
* Technicians
BodyShop Service Advisor
Parts Manager
Parts Executives
JC Final Inspector
Customer Care Manager
Denter & Painter
*Mechanical & Bodyshop)
Email : keshvinhrmanager@gmail.com
Contact : +91 73308 88161
APPLY NOW
KESHVIN AUTOMOTORS TIRUPATI | NELLORE | KADAPA | KURNOOL | ANANTHAPUR
#KeshvinMg
KESHVINGROUP.COM

సాక్షి క్లాసిఫైడ్స్

SERIVCES

CHANGE OF NAME

I, Dalazack Safiya Tarannum W/o Shaik Mohammed Ibrahim Khaleelullah, age 32 Yrs, R/o D.No.8/189, Nabikota, YSR Kadapa Dist., AP-516003, Safiya Tarannum Khanam Dalazack (Old) instead of Dalazack Safiya Tarannum

I, Bepari Fakhruddin C/o Bibi Aayeesha R/o 54/62-5-1-2, Kagithalapenta, RV Nagar, Kadapa, A.P. have Changed my Son's Name from Shaik Muhammed Muhaimin to Bepari Muhammed Muhaimin (New Name) for all purpose

WANTED

Wanted workers for retail store 8688074484, 10th class (able to read and write)

TKR Jeevan Jyothi School, Jammalamadugu Wanted (Local) Teachers to work in our school as a Maths teacher 3rd, 4th and 5th class. Cont : 9603737014

కడప నగరంలోని ఆర్కీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నర్సరీ నుండి పదవ తరగతి వరకు బోధించుటకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కావలెను. సెల్: 8074717196, 8106123469

బిస్కట్/చాక్లెట్ ఏజన్సీ నందు పనిచేయుటకు సేల్స్‌మేన్/డెలివరి బాయ్ కావలెను. కడప నగరంలో నివసించు మగవారు మాత్రమే సంప్ర. సెల్: 9494035777, 9391802277

కొత్తగా ప్రారంభించిన మా బ్రాంచిలో పనిచేయుటకు 59 స్త్రీ/పు॥లు కావలెను. నో ఫీజు. జీతం: 14 వేలు+DA 6 వేలు+ఫ్రీ రూం. 8వ సం॥లోపు. సంప్ర: సింధూ ప్రమోషన్స్, చెన్నూరు బస్టాండ్ దగ్గర, కడప. 86880 65411

New Madanapalle Chits Pvt Ltd, Madanapalle నందు పనిచేయుటకు Agents, Business Executivesమరియు Staff కావలెను. జీతం: 10,000 to 15,000, 8374333675, 9441517383.

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K సంప్ర : 9640258899, 9640468899

ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 8500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 95026 15217

వెస్ట్రలైఫ్ కాడు VIP ఇండ్లలో పెద్దవాళ్ళని చూసు కోవడానికి స్త్రీలు / పురుషులు, ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ 15000- 40000, ఫ్రీ రూమ్+భోజనం. HYD. ఫోన్: 7995865999

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

గమనిక
[illegible]

క్షుద్ర పూజల కలకలం

- నెలరోజులుగా గుర్రంకొండ పరిసరాల్లోనే మకాం
- కేరళ గుప్త నిధుల ముఠా సభ్యులపై అనుమానం
- పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

గుర్రంకొండ పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. క్షుద్ర పూజలు చేస్తున్నారని కలకలం రేగడం సంచలనం కలిగించింది. అనుమానితులను పట్టుకున్న గ్రామస్థులు పోలీసులకు అప్పగించారు. కేరళ రాష్ట్రం నుంచి వచ్చి గత నెల రోజులుగా ఇక్కడే మకాం వేసినట్లు సమాచారం. మరో వైపు చారిత్రాత్మక గుర్రంకొండ పరిసరాల్లో గుప్త నిధుల తవ్వకాలతో అలజడి నెలకొంది. మండలానికి చెందిన వ్యక్తులే ఇక్కడికి తీసుకొచ్చారని గ్రామంలో చర్చ సాగుతోంది.





చెర్లోపల్లె శ్రీ రెడ్డెమ్మతల్లి ఆలయ పరిసరాల్లో క్షుద్రపూజలు నిర్వహించిన దృశ్యం, కేరళనుంచి వచ్చిన వ్యక్తులను విచారిస్తున్న పోలీసులు

గుర్రంకొండ : గుర్రంకొండ పట్టణానికి సమీపంలోని సాయి మందిరంలో కొంతమంది కేరళ నుంచి వచ్చిన వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారనే సమాచారం అందుకొన్న గ్రామస్థులు గురువారం పెద్ద ఎత్తున అక్కడి చేరుకున్నారు. నిమ్మకాయలు, టెంకాయలు, పసుపు, కుంకుమతో పూజలు చేసిన ఆనవాళ్లు కనబడడంతో వారిని నిలదీశారు. పొంతన లేని సమాధానాలు చెప్పడంతో వారిని పట్టి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు చేరుకుని వారిని విచారించేందుకు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బజారు వీధికి చెందిన కొందరు వ్యక్తులు అక్కడే ఉండడంతో వారి ఇళ్లలో రాత్రిళ్లు పోలీసులు సోదాలు నిర్వహించారు. కేరళకు చెందిన వ్యక్తుల యొక్క సంచులు, ఇతర సామగ్రి ఉన్నట్లు గుర్తించారు. నెల రోజులుగా వారు చుట్టుపక్కల గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేస్తున్నట్లు తేలింది.

రెడ్డెమ్మకొండ పరిసరాల్లోనూ..

కేరళకు చెందిన ముఠా సభ్యులు చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మకొండ పరిసరాల్లో గత నాలుగు వారాలుగా క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు. రెడ్డెమ్మతల్లి ఆలయానికి కొంత దూరంలోని అటవీ ప్రాంతంలో అక్క దేవతల ఆలయం ఉంది. సమీప ప్రాంతంలో కేరళకు చెందిన తాంత్రికులు పెద్ద ఎత్తున క్షుద్ర పూజలు చేసినట్లు ఆనవాళ్లున్నాయని గ్రామస్థులు తెలిపారు. పసుపు, కుంకుమలతో పెద్ద ఎత్తున ముగ్గులు వేసి అందులో నిమ్మకాయలు, టెంకాయలు ఉంచారు. పెద్ద నల్లరంగు మేకపోతును అక్కడ బలి ఇచ్చి మేక పోతు తలను ముగ్గు మధ్యలో ఉంచి పూజలు నిర్వహించినట్లు పశుకాపరులు పేర్కొన్నారు. మరోసారి కోడి తలలు ముగ్గులో ఉంచి పూజలు నిర్వహించినట్లు సమాచారం. ఇలా నాలుగువారాల పాటు అక్కడ పూజలు నిర్వహించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. కొందరు నాయకుల్ని లక్ష్యంగా చేసుకొని చేతబడులు చేసినట్లు చర్చ సాగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. రెడ్డెమ్మకొండ ఆలయం పురాతన చరిత్ర కలిగిన ఆలయం కాబట్టి గుప్తనిధులు ఉంటాయనే నమ్మకంతో ఈ పూజలు చేసి ఉంటారని గ్రామస్తులు అంటున్నారు.

పురాతన రాతి మసీదుల్లో..

గుర్రంకొండ, సంగసముద్రం గ్రామాల సరిహద్దుల్లో పురాతన రాతి మసీదుతోపాటు నవాబుల కాలం నాటి పురాతన కట్టడాలున్నాయి. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కేరళకు చెందిన తాంత్రికుల్ని ఇక్కడి తీసుకొచ్చినట్లు సమాచారం. గతంలోనూ ఇక్కడ రెండు మార్లు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. అప్పట్లో ఈ సంఘటనలపై కేసు నమోదు చేసి 18 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. మళ్లీ ఇప్పుడు ఈ ముఠా సభ్యులు తమ కార్యకలాపాలు యథేచ్ఛగా జరుపుతున్నారు. రాత్రిళ్లు ఈ పరిసరాల్లో గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. కొందరు ఈ పరిసరాల్లో కూడా గుప్తనిధుల కోసం పూజలు నిర్వహించినట్లు తెలిపారు. స్థానికంగా నివాసముండే వ్యక్తులు గుప్తనిధుల తవ్వకాల కోసం తీసుకు వచ్చారా? లేదా? అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది

మండలం నుంచి పంపించి వేశాం



గుర్రంకొండ సమీపంలోని సాయిబాబా మందిరంలో అనుమానాస్పదంగా మకాం వేసిన కొంత మంది వ్యక్తుల్ని గ్రామస్థులు పట్టి తరలించారు. వారిని విచారించగా కేరళ నుంచి వచ్చినట్లు తేలింది. వారు గ్రామాల్లో తిరుగుతూ కేరళ ఆయుర్వేద వైద్యం చేసే వారని చెబుతున్నారు. వారి కదలికలు అనుమానస్పదంగా ఉండడంతో మండలం నుంచి దూరంగా పంపించి వేశాం.

– నాగార్జునరెడ్డి, ఎస్‌ఐ.గుర్రంకొండ

నిండు గర్భిణిని చూసేందుకు వెళ్తూ ప్రమాదంలో భర్త దుర్మరణం

– లారీ–సుమో ఢీకొని ఇద్దరి మృతి



నుజ్జునుజ్జయిన వాహనంలో చిక్కుకున్న మృతదేహాలు

రైల్వేకోడూరు : నిండు గర్భిణి అయిన భార్యను చూడాలని వెళ్తూ.. రోడ్డు ప్రమాదంలో భర్త మరణించిన సంఘటన ఓబులవారిపల్లె మండలం రెడ్డిపల్లె చెరువు కట్టపై గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... రెడ్డిపల్లె దళితవాడ గ్రామానికి చెందిన ఆర్.వెంకటేష్(27) భార్య తొమ్మిది నెలల గర్భిణి. ఆమెను చూసేందుకు చిన్న ఓరంపాడులో తన చిన్ననాటి స్నేహితుడు ఉన్న వై.సుబ్బరాయుడు(30)ను తీసుకుని రాజంపేట సమీపంలోని పులపత్తూరు రేణింతల గ్రామానికి సుమో వాహనంలో బయలుదేరాడు. రెడ్డిపల్లె చెరువు కట్ట వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. సుమో ముందు బాగం నుజ్జు నుజ్జయింది. వాహనం నడుపుతున్న వెంకటేష్‌తోపాటు, అతడి పక్కన కూర్చున్న సుబ్బరాయుడులకు తీవ్ర గాయాలవడంతో అక్కడిక్కడే మృతి చెందారు. వెంకటేష్‌కు ఏడాది కిందట వివాహం కాగా.. డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సుబ్బరాయుడు రేణింతల గ్రామం కాగా.. అతడికి ఇటీవల వివాహమైంది. ఎస్‌ఐ చిన్నపెద్దయ్య ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రైల్వేకోడూరు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్టు ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

రహదారి పనుల్లో రాజకీయం వద్దు



అధ్వానంగా ఉన్న రహదారి

సంబేపల్లె : మండల పరిధిలోని చిన్నబిడికి, నడిమిరాజు, ఎగువరాజుగారిపల్లె, దిగువరాజుగారిపల్లె, హరిజన వాడ, వంకవారి ఇండ్లకు అనుసంధానంగా వెళ్లే రహదారి మరమ్మతులపై రాజకీయం చేయవద్దని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు టెండర్ దక్కించుకుని ప్రారంభించిన చిన్నబిడికి రహదారి మరమ్మతులు నిలిచిపోయిన సంగతి పాఠకులకు విదితమే. గత 20 ఏళ్లుగా వినతులు సమర్పించగా.. ఇపుడు రహదారి మరమ్మతులు చేపడితే టీడీపీ నాయకులు అడ్డుపడి నిలుపుదల చేయడం మంచిది కాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా గ్రామాల వాసులు ఈ రహదారిపై దేవపట్ల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వస్తారని, రహదారి అధ్వానంగా మారడంతో ప్రయాణించడం కష్టంగా ఉందన్నారు. రహదారి దెబ్బతినడంతో అనారోగ్య పరిస్థితుల్లో జాతీయ రహదారి చేరాలంటే ఇబ్బంది పడాల్సి వస్తోందన్నారు. రాజకీయాలు మాని ప్రజల అవసరాల మేరకు అభివృద్ధిని ఆకాంక్షిస్తూ అడుగులు వేయాలని తెలిపారు.

అభివృద్ధిని ఆపకండి



చిన్నబిడికి రోడ్డు మరమ్మతులను అధికార పార్టీ నాయకులు అడ్డుకోవడం హేయమైన చర్య. రహదారులు అనేవి అందరికీ అవసరమైనవి. ఒక పార్టీకో, వ్యక్తికో ఉండవు. పనులు వెంటనే పూర్తిచేసి రహదారి అందుబాటులోకి తేవాలి.

– ఉషారాణి, రెడ్డివారిపల్లె సర్పంచ్, సంబేపల్లె మండలం

యువకుడు ఆత్మహత్య

కడప అర్బన్ : కడప నగరంపరిధిలోని ఎర్రముక్కపల్లి రోడ్డు వద్ద ఓ ప్రముఖ లాడ్జిలోని అద్దె గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని చీర రంజిత్(25) గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడప వన్‌టౌన్ సీఐ భాస్కర్‌రెడ్డి వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా చెన్నారావుపేటకు చెందిన రంజిత్ రెండు రోజుల కిందట కడపలోని స్నేహితుడు ప్రశాంత్‌రెడ్డి అక్క పెళ్లికి వచ్చాడు. లాడ్జిలో తన స్నేహితులతో బస చేశాడు. గురువారం ఉదయం తనతోపాటు వున్న స్నేహితులు టిఫిన్ చేయడానికి వెళ్లారు. అదే సమయంలో రంజిత్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటనా స్థలంలో 'అమ్మా, నాన్న ఆశయాలను అందుకోలేక పోతున్నాను' అంటూ రంజిత్ రాసిన 'సూసైడ్ నోట్'ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృత దేహాన్ని రిమ్స్‌కు తరలించారు. రంజిత్ తల్లిదండ్రులు, బంధువులకు సమాచారం ఇచ్చారు. మృతుడి స్నేహితుల ఫిర్యాదు మేరకు సీఐ భాస్కర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి దుర్మరణం

వీరబల్లి : మండలంలోని తాటికుంటపల్లి పంచాయతీ పిచ్చిగుంటపల్లికి చెందిన కత్తి వెంకటరమణ(28) బుధవారం రాత్రి విద్యుత్తు తీగ తగిలి మృతిచెందాడు. తాటికుంటపల్లికి చెందిన మోటకట్ల బాబు, రామ్మోహన్ రెడ్డి కలిసి అటవీ ప్రాంతంలో అడవి పందుల కోసం విద్యుత్తు తీగలు లాగి ఉంచారు. అదే సమయంలో వెంకటరమణ, మోహన్, భాస్కర్, రమేష్‌లు కలిసి అడవి జంతువుల వేటకు వెళ్లారు. ఈ నేపథ్యంలో వెంకటరమణ విద్యుత్తు తీగను తాకి షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు.

ట్రిపుల్ ఐటీలో గంజాయి కలకలం

- ఇంజినీరింగ్ విద్యార్థి తీసుకెళ్తుండగా పట్టుకున్న సిబ్బంది
- అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థుల విచ్చలవిడితనం



ట్రిపుల్ ఐటీ ఆర్చి

వేంపల్లె : సాంకేతిక విద్య అందించాలనే సంకల్పంతో ఏర్పాటుచేసిన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో గురువారం గంజాయి కలకలం రేపింది. బుధవారం రాత్రి కళాశాలలో ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గంజాయి, సిగరెట్లు తీసుకెళ్తూ సెక్యూరిటీ సిబ్బందికి పట్టుబడ్డారు. ఈ విషయాన్ని వారు ట్రిపుల్ ఐటీ అధికారులకు తెలుపగా కోర్ కమిటీ సమావేశం నిర్వహించి విద్యార్థులను మందలించారు. వారి తల్లిదండ్రులను పిలిపించి విషయం తెలియజేశారు. సుమారు 40 గ్రాముల గంజాయి దొరికినట్లు సమాచారం. ఈ విషయంపై ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొ.కుమార స్వామి గుప్తా స్థానిక ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారు.. ఎలా అలవాటు పడ్డారనే విషయంపై కళాశాల సిబ్బంది విచారించినట్లు తెలిసింది. నెల్లూరుకు చెందిన విద్యార్థి గత సెలవుల్లో వీటికి అలవాటు పడ్డారని, కడపలో తన ఫ్రెండ్ గంజాయి తీసుకొచ్చి ఇస్తాడు.. తీసుకురమ్మని గాలివీడుకు చెందిన మరో విద్యార్థికి చెప్పడంతో అతడు బుధవారం గంగాజయి తీసుకు వస్తూ సిబ్బందికి పట్టుబడినట్లు సమాచారం. గతంలో అభియంత్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, విద్యార్థులు విచ్చలవిడిగా మందు తాగి చిందులు వేశారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికీ కొందరు బయటనుంచి బిర్యానీ, మందు, సిగరెట్లు, మత్తు పదార్థాలు తీసుకువచ్చి విద్యార్థులకు అందజేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపించారు. ఇలాంటి ఘటనలు చూస్తామని ఎప్పటికీ అనుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం



బంద్ నిర్వహిస్తున్న వివిధ విద్యార్థి సంఘాల నాయకులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : నీట్ పరీక్ష రద్దు చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజేంద్ర, జీఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యా సంస్థల బంద్ చేపట్టారన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి రాగానే దేశ సంపద కార్పొరేట్ పరం చేయడమేగాక, చివరికి విద్యార్థుల ప్రతిభను అమ్ముకునే స్థాయికి చేరిందన్నారు. నీట్ పరీక్ష పత్రం లీక్ చేసి 67 మంది విద్యార్థులకు ఆల్ ఇండియా ర్యాంక్ వచ్చే విధంగా చేయడం దారుణమన్నారు. 1506 మందికి సమయపాలన తక్కువ ఉండడంతో ఆ సంస్థ గ్రేస్ మార్కులు కలిపి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్‌టీఏ సంస్థ లైసెన్స్ రద్దు చేసి, ఉన్నత విద్యా ప్రమాణాలు కాపాడాలని, ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, దేశవ్యాప్తంగా మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి కొనసాగించాలన్నారు. యూనివర్శిటీలలో విద్యార్థులపై నమోదైన క్రిమినల్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. బీజేపీ వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ల బాబు, నాగేంద్రబాబు, చెన్నకేశవ, ప్రసన్నకుమార్, జగన్ నాయక్, భాస్కర్, కే శివశంకర్ బి అరుణ్ అకిరానంద్ శివతేజ మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర సెల్‌ఫోన్ దొంగ అరెస్టు

రూ.2.26 లక్షల విలువైన సెల్‌ఫోన్లు స్వాధీనం

చీరాల రూరల్ : ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదువుకున్న అతడు జల్సాలకు అలవాటుపడి దొంగగా మారాడు. సెల్‌ఫోన్లు చోరీ చేస్తూ చీరాల జీఆర్పీ పోలీసులకు పట్టుబడ్డాడి కటకటాల పాలయ్యాడు. రైల్వే డిప్యూటీ సూపరింటెండెంట్ సీహెచ్.విజయభాస్కర్, ఎస్సై కొండయ్య గురువారం వివరాలు వెల్లడించారు. ఒంగోలు జీఆర్పీ సీఐ ఎస్.శ్రీకాంత్‌బాబు ఆధ్వర్యంలో చీరాల నాలుగో నంబర్ ప్లాట్‌ఫామ్‌పై తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని వారు అదుపులోకి తీసుకుని విచారించారు. అతడి వద్ద ఆరు సెల్ ఫోన్లు ఉండడంతో స్వాధీనం చేసుకున్నారు.

ఉన్నత విద్య చదువుకుని.. దొంగగా..

కడప జిల్లా ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన ఇల్లూరు హరినాథరెడ్డి ఏరోనాటికల్ ఇంజినీరింగ్ చదువుకుని ఉద్యోగం లేక ఖాళీగా తిరుగుతున్నాడు. చెడు వ్యసనాలు, మద్యం, ఆన్‌లైన్ బెట్టింగులు, ఇతర జల్సాలకు అలవాటుపడ్డాడు. అందినకాడిన డబ్బు ఖర్చు చేస్తూ జులాయిగా తిరుగుతున్నాడు. ఇటీవల రైళ్లలో తిరుపతి నుంచి తెనాలి వరకు ప్రయాణికుడి మాదిరి ఎక్కి అందరూ ఆదమరచి నిద్రించే సమయంలో సెల్ ఫోన్లు దొంగిలించి వాటిని బెంగళూరు, గోవాలో విక్రయిస్తున్నాడు. వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తూ.. డబ్బు అయిపోయాక మరలా రైళ్లలో తిరుగుతూ సెల్‌ఫోన్ చోరీలు చేస్తున్నాడు. చీరాల రైల్వే పోలీసులు జరిపిన తనిఖీలలో పట్టుబడి కటకటాలకు వెళ్లాడు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై సిహెచ్.కొండయ్య, హెడ్ కానిస్టేబుల్ కె.భాస్కరరావు, కానిస్టేబుళ్లు రాము, గోపీలను రైల్వే అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్ అభినందించారు. జీఆర్పీ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కువైట్‌లో కొత్తకోటపాడు వాసి మృతి



గంపా చిన్న నరసింహులు(ఫైల్)

అట్లూరు : మండలంలోని కొత్తకోటపాడు గ్రామానికి చెందిన గంపా చిన్న నరసింహులు(55) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందినట్లు మృతుడి బంధువులు తెలిపారు. చిన్న నరసింహులు బేల్దారి పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇతడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బేల్దారి పనిచేసి కుటుంబాన్ని పోషించలేక నరసింహులు ఇటీవల తన ఇద్దరు కుమారులను తీసుకుని బిల్డింగ్ పనులు చేసేందుకు కువైట్‌కు వెళ్లారు. బుధవారం పని చేస్తుండగా నరసింహులుకు ఛాతీలో నొప్పి రావడంతో కువైట్‌లోని అదాన్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు శస్త్ర చికిత్స చేయడంతో అంతా బాగుందని భావించారు. అయితే తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు చెప్పడంతో కన్నీటి పర్యంతమయ్యారు.

ఎన్‌సీసీ ఫలితాలు విడుదల చేయాలి



డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌సీసీ కేడెట్స్

వైవీయూ : కడప 30 ఆంధ్రా బెటాలియన్ పరిధిలోని ఎన్‌సీసీ కేడెట్స్‌కు సంబంధించిన ఎ, బి, సి సర్టిఫికెట్స్ పరీక్షా ఫలితాలను విడుదల చేయాలని ఎన్‌సీసీ కేడెట్స్ కోరారు. నగరంలోని కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ గంగాధర్‌గౌడ్‌ను కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ సీనియర్ కేడెట్ అశోక్ మాట్లాడుతూ వివిధ ప్రవేశ పరీక్షలకు సంబంధించి కౌన్సెలింగ్ ప్రారంభమైన నేపథ్యంలో ఎన్సీసీ కేడెట్స్ పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. సర్టిఫికెట్లు అందిస్తే 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియలో ఉపయోగపడతాయన్నారు. బెటాలియన్ తరలింపు ఆలోచన విరమించుకోవాలని కోరారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ముద్దనూరు : మండలంలోని చిన్నదుద్యాల గ్రామానికి చెందిన గండి ఓబులేసు(46) గురువారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ దస్తగిరి సమాచారం మేరకు.. చిన్న దుద్యాల గ్రామానికి చెందిన ఓబులేసు నెల్లూరుకు చెందిన తిరుపతిరెడ్డి తారు ప్లాంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నారు. బుధవారం విధులకు వెళ్లిన అతడు ఇంటికి తిరిగి రాలేదు. గురువారం ఉదయం తారు ప్లాంట్ వద్దకు వెళ్లి చూడగా.. గదిలో ఫంకాకు ఉరివేసుకుని విగతజీవిగా కనిపించాడు. ప్లాంట్ వద్ద మోటార్లు కనిపించలేదని, యజమాని ఏమైనా అంటాడనే భయంతో అతడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

భూ సమస్యతో ఒకరి ఆత్మహత్యాయత్నం



ఆసుపత్రిలో పామిడి ప్రసాద్

లింగాల : భూమి సమస్య పరిష్కారం కాక పోవడంతో లింగాల మండలం బోనాల గ్రామానికి చెందిన పామిడి ప్రసాద్ గురువారం ఆత్మహత్యాయత్నం చేశారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... ప్రసాద్ చిన్నాన్న అయిన ఓబులరాయుడు (కిషోర్) వారి అన్నగారి పొలాలను గత ఐదు సంవత్సరాలుగా అప్పటి తహసీల్దారు శేషారెడ్డి సాయంతో బ్లాక్ లిస్టులో పెట్టారని బాధితులు తెలిపారు. తొలగించాలని ఎన్నోసార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని, పామిడి ప్రసాద్‌కు అప్పులు ఎక్కువై భూమి అమ్మేందుకు సిద్ధమూనా.. ఎవరూ కొనలేదన్నారు. రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ కాదని చెప్పడంతో ఆయన పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు వెంటనే పులివెందుల రియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు.

ఆలయంలో చోరీ

బద్వేలు అర్బన్ : బయనపల్లె సమీపంలోని ప్రధాన రహదారిపై రామభక్త ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ జరిగినట్లు గురువారం గుర్తించారు. ఆంజనేయస్వామి మూల విరాట్‌కు అలంకరించిన వెండి పాదాలు, వెండి కళ్ళు, వెండి కిరీటం, వెండి గదతోపాటు అమ్మవారి బంగారు తాళిబొట్టు, సరుదు చోరీకి గురైనట్లు ఆలయ నిర్వాహకులు గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ప్రాథమికంగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై వివిధ కోణాల్లో ఆరా తీస్తున్నారు.

నిధుల మంజూరుపై హర్షం

– వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి : రాయచోటి–కడప మార్గంలోని గువ్వలచెరువు టన్నెల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై వైఎస్సార్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దశాబ్ద కాలంగా ఎదురు చూస్తున్న గువ్వల చెరువు ఘాట్ టన్నెల్ నిర్మాణానికి 2024–25లో రూ.1000 కోట్లు కేటాయిస్తూ అనుమతి ఇవ్వడం ఆనందదాయకమన్నారు. 2021లో ఎంపీ మిథున్ రెడ్డి, తాను ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని టన్నెల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. తమ విన్నపానికి స్పందించిన కేంద్ర మంత్రి టన్నెల్ ఫైల్ పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. సర్వే ప్రకారం ఆరు కిలోమీటర్ల మేర ఇరువైపులా అప్రోచ్ రోడ్డు, దాదాపు 2.50 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం ఉన్నాయన్నారు. టన్నెల్ నిర్మాణానికి సహకరించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.